విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా
శనివారం 21 డిసెంబరు, 2024. 4 పేజీలు

నేడు ప్రపంచ ధ్యాన దినోత్సవం

విశాలాంధ్ర – కొండాపురం : సమగ్ర శ్రేయస్సు, అంతర్గత పరివర్తన కోసం ఒకరోజు ఉండాలంటూ మన దేశంతో పాటు, పలు దేశాలు డిసెంబర్ 21ని ప్రపంచ ధ్యాన దినోత్సవంగా జరుపుకోవాలని చేసిన తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి ఏకగ్రీవంగా ఆమోదించింది. దీంతో ఇకనుంచి ఏటా డిసెంబర్ 21ని ప్రపంచ ధ్యాన దినోత్సవంగా జరుపు కుంటారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకునే జూన్ 21 (వేసవి ఆయనం) కు ప్రపంచ ధ్యాన దినోత్సవం డిసెంబర్ 21 (శీతాకాల ఆయనం) సరిగ్గా 6 నెలల తర్వాత వస్తుంది. యోగ, ధ్యాన ప్రక్రియలకు భారతదేశం విశ్వ గురువుగా వ్యవహరిస్తోంది. మానసిక ప్రశాంతతకు ధ్యానం ఒక చక్కని ఔషధం. ధ్యానం ద్వారా మన ఆలోచనలను నియంత్రించవచ్చు. ఏకాగ్రతను పెంపొందించు కోవడానికి, ఒత్తిడి నుంచి దూరం కావడానికి ధ్యానం ఎంతగానో ఉపయోగ పడు తుంది. విద్యార్థి దశ నుంచే పాఠశాలలు, కళాశాలల్లో ధ్యాన, యోగాసనాలు నేర్పిస్తే ప్రతి ఒక్కరు ప్రశాం తమైన జీవనానికి అలవాటు పడతారు. ధ్యాన ప్రయోజనాల గురిం చి అవగాహన కల్పించడానికి ధ్యాన కేంద్రాలు విస్తృతంగా కృషి చేయాలి. అందుకు ప్రభుత్వాలు, కార్పొరేట్ సంస్థలు భాగస్వాములు కావాలి.

దగదర్తి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్‌పై

మంత్రితో చర్చించిన ఎంపీ బీద

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: దగదర్తి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ కు సంబంధించిన అంశాలపై రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ పార్లమెంట్ భవనంలో శుక్రవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన నాయుడుని కలిసి దగదర్తి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ కు సంబంధించిన అంశాలపై చర్చించి, ఎయిర్పోర్ట్ కు ఇచ్చిన భూములకు రైతులకు చెల్లించవలసిన పరిహారం త్వరితగతిన చెల్లించేందుకు ఏర్పాటు చేయాలని అలాగే పనులు ప్రారంభించేందుకు అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ కేంద్ర మంత్రికి బీద మస్తానావు యాదవ్ వినతి పత్రాన్ని ఇచ్చారు.

స్కూల్ బస్సు డ్రైవర్లకు ఆటో డ్రైవర్లకు

రోడ్డు భద్రతపై అవగాహన కలిగిస్తున్న: ఆర్టీవో

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :::ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయం కందుకూరులో ఈరోజు స్కూల్ మరియు కాలేజీ బస్సు డ్రైవర్లకు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టి వి ఎన్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఒక్క స్కూల్ బస్ డ్రైవర్ మరియు ఆటో డ్రైవరు రోడ్ సేఫ్టీ రూల్స్ ను తప్పనిసరిగా తూచా తప్పకుండా పాటించాలని ముఖ్యంగా స్కూల్ బస్సు డ్రైవర్లు వెహికల్ స్టార్ట్ చేసేటప్పుడు చుట్టుపక్కల చూసి జాగ్రత్త వహించి ముందుకు వెళ్లాలని అదేవిధంగా ఓవర్ స్పీడ్ వెళ్లకుండా మరియు సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తూ డ్రైవింగ్ చేయకూడదని తెలియజేశారు. ముఖ్యంగా 60 సంవత్సరములు దాటిన డ్రైవర్ సోదరులు స్వచ్ఛందంగా స్కూల్ బస్సులు నడుపుకుండా ఉండాలని తెలియజేశారు. ముఖ్యంగా మీ మీద మీ కుటుంబం ఆధారపడి ఉంటారు మీ నిర్లక్ష్యంతో కుటుంబాన్ని రోడ్డున పడవెయ్యద్దని మీ నిర్లక్ష్యమే యముడికి ఆయుధం కనుక ప్రతి ఒక్క డ్రైవర్ సోదరులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు బారిన పడకుండా ఉండగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మోటార్ వాహనముల తనిఖీ అధికారి చెన్నూరి రాంబాబుమాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని ఉంటారని అదేవిధంగా స్కూల్ బస్సు నడుపు డ్రైవర్లు మరియు బస్సు నందు అటెండెంట్ ఉండి స్కూల్ పిల్లలువాహనము ఎక్కినప్పుడు దిగునప్పుడు ముందు వెనక గమనిస్తూ ఎవరూ లేరని గమనించుకున్న తర్వాత వాహనమును ముందుకు వెళ్లేలా చూసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా స్కూల్ బస్సు నడుపు డ్రైవర్లు యూనిఫామ్ కూడా ధరించి డ్రైవ్ చేయాలని ముఖ్యంగా స్కూల్ పిల్లలు తీసుకొని వచ్చి మరల తిరిగి వారి యొక్క గమ్య స్థానమునకు చేర్చు బాధ్యత వహిస్తున్నారు. కాబట్టి జాగ్రత్తతో వాహనమును నడుపుతూ వారిని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని ఎవరైతే బాధ్యతారాహిత్యం గా వాహనం నడిపిన అట్టి వారిపై చర్యలు తీసుకోబడునని తెలియజేశారు.

విద్యా దాత పివిజి రాజు

విశాలాంధ్ర –కావలి: విద్యా దాత డాక్టర్ పి వి జి రాజు విద్యా వ్యవస్థకు వన్నె తెచ్చినారని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ పి వి జి రాజు శత జయంతి ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా విజయనగరం జిల్లా కేంద్రంలో మహారాజ కళాశాలలో లోక్‌సత్త నేత మాలకొండ రెడ్డి సందర్శించి ఆయన విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. డాక్టర్ పి వి జి రాజు విద్యా దానం,సంగీతం, సాహిత్యం ఎన్నో కళాశాలలో ఏర్పాటుచేసి ఎంతోమంది కవులను కళాకారులను, మేధావులను తీర్చిదిద్దినారని తెలిపారు,ఆయన మానస్స ట్రస్ట్ ఏర్పాటు చేసి 26 ఎకరాల్లో విద్యా సంస్థలను ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే వేలాది ఎకరాలను ప్రజలకు దానం చేశారని ఆయన తెలిపారు విజయనగరం రాజుల్లో చివరి రాజు అయినా పివి జి రాజు శాసనసభ్యుడిగా మంత్రిగా, మంత్రిగా రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించి ప్రజా ప్రతినిధులకు మేధావులకు ఆదర్శప్రాయంగా జీవించాడని తెలిపారు. ఆయన శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర అంతట జరపడం సంతోష్ తగ్గ విషయమని అని తెలిపారు. విజయనగరంలోని మహారాజ కళాశాల ను దేశంలోనే గర్వించదగ్గ కళాశాలగా తీర్చిదిద్దిన డాక్టర్ పివిజి రాజు దాన కర్ణుడిగా పేరు తెచ్చుకున్నాడని తెలిపారు.

అభాగ్యులకు కాకర్ల సంహిత్ పరామర్శ

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలం చోడవరం గ్రామంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తనయుడు కాకర్ల సంహిత్ అభాగ్యుల నివాసాలకు వెళ్లి పరామర్శించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో చోడవరం గ్రామంలోని చెరుకూరి ఆర్తి కీర్తి ఇంటికి వెళ్లారు. తల్లిదండ్రుల పోషణలో కాకుండా వాళ్ల గ్రాండ్ మదర్ దగ్గర ఉంటూ విద్యాభ్యాసం చేస్తున్నారు. అదేవిధంగా నోటి క్యాన్సర్ తో బాధపడుతున్న చెరుకూరి మల్లమ్మను పరామర్శించారు. ఈమెకు భర్త తల్లిదండ్రులు లేరు. అదే గ్రామంలోని బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతున్న నన్నూరి మాలకొండయ్యను పరామర్శించారు. కంటిచూపులేని కేసనపల్లి గాబ్రెల్ ను పరామర్శించారు. కుటుంబం లేకుండా మానసిక స్థితి సరి లేకుండా జీవిస్తున్న చోటూరి మహేశ్వరుని పరామర్శించారు. నేరలమ్మ మస్తానమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. వీరి వివరాలు సేకరించిన కాకర్ల సంహిత్ వారి కుటుంబల నేపథ్యం, వారి ఆరోగ్య స్థితిగతులను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకువెళ్ళి, వారికి ఆరోగ్య భద్రత, ఆర్థిక భరోసా కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని మనో ప్రకాష్ గోచిపాతల విష్ణు కుమార్ పిచ్చి పాటి భార్గవ్ రెడ్డి ఇమ్రాన్ పిచ్చి పాటి పవన్ కళ్యాణ్ నిమ్మకాయల రామ్ చైతన్య హరి వరం వంశి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

నగరం లో ఘనంగా జరగనున్న జగన్ జన్మదిన వేడుకలు

పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు :వై.ఎస్.ఆర్.సి.పి అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నెల్లూరు నగర నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయం రాంజీ నగర్, 3వ వీధి, చిల్డ్రన్ పార్క్ దగ్గ నందు, ఉదయం 10 గంటలకు మాజీ మంత్రి పోలుబోయిన అనీల్ కుమార్ యాదవ్, పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో జన్మదిన వేడుకలు నిర్వహించబడును. ఈ కార్యక్రమములో కేక్ కటింగ్, రక్తదాన శిబిరము ఇతర సేవా కార్యక్రమములు నిర్వహించబడును.కావున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అబిమానులు, కార్యక్రమమునకు హాజరై మన ప్రియతమ నాయకుని జన్మదిన వేడుకలను విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నాము.

పదవికి వన్నెతెచ్చిన పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఉపముఖ్యమంత్రి పదవికి అద్దం పట్టేలా తన బాధ్యతలను నిర్వహిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆ పదవికి వన్నె తెచ్చారని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. శుక్రవారం వెంకటాచలం మండలం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మన్యం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పలువురు ఉప ముఖ్యమంత్రిగా విధులు నిర్వహించారని అయితే ఏ ఒక్కరు కూడా ఆ పదవికి న్యాయం చేయలేకపోయారు అయితే కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తమన్ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేయడంలో ముందున్నారు.అప్పుల్లో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధిలో వెనకబడిన పల్లెలను, అభివృద్ధి వైపు నడిపించే దిశగా కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషిస్తూ ఉపముఖ్యమంత్రి అంటే ఒక బాధ్యత, ఉపముఖ్యమంత్రి అంటే అలంకారప్రాయం కాదు అని నిరూపిస్తూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనలో నిధులను ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా ప్రభుత్వ అధికారుల చేత పనులు చేయిస్తూ నేడు మన్యం జిల్లాలో ఎన్నో ఏళ్లుగా డోలీల ద్వారా రాకపోకలు కొనసాగిస్తూ ఎన్నో ఇబ్బందులు పడుతున్న 58 గిరిజన గ్రామాలకి19 రోడ్లు ను 36.71 ఒక కోట్ల రూపాయల నిధులతో 39.32 కిలోమీటర్లు రోడ్ల నిర్మాణాన్ని కి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టి డోలీల నుంచి విముక్తిని చేసి వారి జీవితాలలో వెలుగులు నింపే విధంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపట్టడం నిజంగా దేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తిగాజ్ చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలబడే విధంగా ఆయన చేస్తున్నటువంటి అనేక కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ఆటు కేంద్రంలో మోడీ సహకారం ఉందని ఆయన తెలిపారు. అలాగే సర్వేపల్లి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : ముత్తుకూరు మండల కేంద్రానికి చెందిన, ముత్తుకూరు గ్రామపంచాయతీ నాయకులు కాకుటూరు లక్ష్మణ రెడ్డి, పంచాయతీ ఉపసర్పంచ్ కాకుటూరు అనిత రెడ్డిలతో కలిసి శుక్రవారం నెల్లూరులోని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాసంలో సోమిరెడ్డి చేత పార్టీ కండువాలు కప్పించుకొని పార్టీలో గత ప్రభుత్వ హయాంలో వైసిపి పంచాయతీగా ఉన్న ముత్తుకూరు పంచాయతీ ఎన్నికల అనంతరం సర్పంచి బూదురు లక్ష్మి వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో అప్పటినుండి సర్పంచి ఓదులక్ష్మి ఉప సర్పంచ్ అనిత రెడ్డి తనకు తెలియకుండా పంచాయతీ నిధులను డ్రా చేసిందన్న అభియోగం మోపడం దీంతో ముత్తుకూరు పంచాయతీ వ్యవహారం రాష్ట్ర రాజధానికి చేరడంతో రాష్ట్ర పంచాయతీ శాఖ కమిషనర్ స్వయంగా వచ్చి విచారణ జరిపించడం అప్పటినుండి పంచాయతీ గ్రామసభ ను కొందరు వార్డు సభ్యులు వ్యతిరేకించడంతో ఒక పర్యాయం కూడా గ్రామసభ ప్రస్తుతం ఉప సర్పంచ్ కూడా వై సిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. అలాగే వైసిపి పార్టీని తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో వైసీపీ సీనియర్ నాయకులు కాకుటూరు లక్ష్మణరెడ్డి, , వార్డు సభ్యులు కావలి సుజాత, రొయ్యల శకుంతల, షేక్ ఆస్తాతో పాటు కాకుటూరు విజయమోహన్ రెడ్డి, రవిదేవారెడ్డి, కిషోర్, రామంజి నాగరాజు, వెల్లంపల్లి సూరిబాబు, సురేష్, తిరుపతి రావు ,కృష్ణయ్య గౌడ్ లు చేరారు. పార్టీలో చేరిన వారిని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, ముత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర-గుడ్లూరు: పంచాయతీ అనుమతితోనే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి ఎంపీడీవో వెంకటేశ్వర్లు చేసుకోవాలి. గుడ్లూరులో ఎటువంటి అనుమతులు లేకుండా రోడ్డుకి అడ్డంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, అదేవిధంగా గ్రామ శివారులో మామిడి చెట్ల సెంటర్లో రోడ్డు అంచు వరకు ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల ఆ గల్లీలో నుంచి బయటికి వచ్చేవారికి వాహన చోదకులకు రోడ్డుపై ఏమి వస్తున్నాయో కనబడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ సెంటర్లో రోడ్డు ఆనుకొని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల అటు ఇటు వచ్చే వాహనాలకు, రెండు వాహనాలు ఎదురైనప్పుడు తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుండడంతో పాటుగా గుర్తు తెలియని వ్యక్తులు మలమూత్ర విసర్జన చేయడంతో పాటుగా ఫ్లెక్సీలో చాటున ఏర్పడిన మరుగు ప్రభావంతో ఆయన ప్రదేశాల్లో చెత్తాచెదారాలను వేస్తుండడం వల్ల దుర్వాసనతో పాటుగా దోమల ప్రబలుతున్నందున ఆ ఫ్లెక్సీలు రోడ్డుకు సమాంతరంగా గోడకు ఆనుకొని ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో తెలియజేయడమైనది. గ్రంథాలయం ఎదురుగా ఉన్న మిట్టపాలెం వెళ్లే రోడ్డులో సిమెంట్ రోడ్డుపై పేరుకుపోయి ఉన్న మట్టిని ఇటీవల తొలగించి రోడ్డుకు ఇరువైపులా కాలువలు ఏర్పాటు చేయడమైనది. ఆ కాలువలను ఇటీవల ఒకటి రెండు చోట్ల కొందరు పూడ్చి వేయడం వల్ల వర్షపు నీరు వెళ్లే మార్గం లేక రోడ్డుపైనే నిలిచిపోతుందని గ్రామస్తులు ఫిర్యాదు మేరకు శుక్రవారం సాయంత్రం ఆ రోడ్డును, కాలువలు పూడ్చివేసి ఉన్న ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలకుర్తి శంకర్, ఏఎస్ఐ సుబ్బారావు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు

సిపిఐఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : మాదాల

విశాలాంధ్ర- కావలి: కావలి పట్టణం సిపిఐ ఎం కార్యకర్తల సమావేశం శుక్రవారం శివరామ సుబ్బయ్య భవనం సిపిఎం ఆఫీసులో పసుపులేటి పెంచలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ 46 సంవత్సరాల తర్వాత సిపిఎం రాష్ట్ర 27 వ మహాసభలు ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో నెల్లూరు నగరంలో జరగబోతున్నాయని ఈ మహాసభలు జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో సిపిఎం పార్టీ జరగబోవు మహాసభలలో ప్రజా పోరాటాలకు ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని రూపొందిస్తుందని ప్రస్తుతం కేంద్రంలో పరిపాలిస్తున్న ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందని వీటిలో పెద్దపెద్ద పరిశ్రమలు ఆదానికి కట్టబెడుతున్నారని దీనివలన నిరుద్యోగం పెరుగుతుందని ప్రైవేటీకరణ వలన లక్షల మంది కార్మికులు వీధిన పడ్డారని కేంద్ర ప్రభుత్వ విధానాలను మన రాష్ట్ర కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ దాసోహం చేస్తుందని బిజెపి ప్రభుత్వం గతంలో మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని చెప్పి ఇంకా విభజన హామీలు నేటికీ అమలు చేయలేదని మన రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి మన రాష్ట్ర కూటమి ప్రభుత్వం మద్దతుగా నిలవడం ఇది దుర్మార్గమైన విషయమని ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్ర ప్రభుత్వాలకు వంత పాడుతుందని ఈ ప్రభుత్వాలకు ప్రజా పోరాటాలే బుద్ధి చెబుతాయని అన్నారు. జరగబోవు సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలకు ప్రజలు ఆర్థిక తోడ్పాటుతో పాటు ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్. వెంకయ్య, పి. తిరుపాలు పట్టణ కమిటీ సభ్యులు వై. కృష్ణమోహన్, జి. మధుసూదన్ రావు డివైయఫ్ఐ నాయకులు పి. శ్రీనివాసులు, చెన్నయ్య సీఐటీయూ నాయకులు %ాఖ%. మస్తాన్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం

- జీఓ మంజూరు అభినందనీయం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్రంలోని 5 వేల ఆదాయంలేని మసీదులు ఇమా మ్ లు, మౌజన్లకు కూటమి సర్కార్ శుభవార్త చెప్పిందని, మస్జీద్ ఇమామ్, "మౌజన్లకు గౌరవ వేతనం మంజూరు చేస్తూ జిఓ విడుదల చేయటం పట్ల రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకిర్ అలీ హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ కీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉమ్మడి ప్రభుత్వం సారధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కి,, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆదాయం లేని చిన్న,చిన్న మస్జీద్" ఇమామ్, మౌజన్ల" ఆర్థిక శైలి దీనంగా ఉందని, వారికి గౌరవ వేతనం ఇస్తే బాగుంటుందని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ద్వారా నివేదన రాగ దానిని సహృదయంతో అర్థం చేసుకొని మస్జీద్ ఇమామ్, మౌజన్లకు రూ.10,000, ఇమామ్ రూ.5000 గౌరవ వేతనం ఇవ్వడానికి సంసిద్ధం తెలియచేస్తూ జీఓ.131.విడుదల చేసిన ఉమ్మడి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. గౌరవ వేతనాన్ని రూ.10 వేలు, మౌజన్ల గౌరవ వేతనాన్ని రూ.5 వేల చొప్పున కొనసాగిస్తూ గురువారం ఈ మేరకు మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఈ గౌరవ వేతనం వర్తిస్తుందని, ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.90 కోట్లు వెచ్చిస్తుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అడుగడుగునా విఘాతం కల్పించి, గాలికి వదిలేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోం దని పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తోనే శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని తెలిపారు.

గణితంలో ప్రావీణ్యం చాలా అవసరం

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: గణితంలో ప్రావీణ్యం చాలా అవసరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ విద్యా ప్రకాశానంద ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శు క్రవారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నరసింహవర్మ అధ్యక్షత వహించారు. ఈయన గణిత శాస్త్ర ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జె. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో గణిత శాస్త్రంలో ప్రావీణ్యం పొందితేనే విద్యార్థులు రాణించగలరన్నారు. ఇక కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గంగారాం మాట్లాడుతూ రామనుజన్ చిన్న వయస్సులో మరణించినప్పటికి గణిత శాస్త్రానికి సంబంధించి ఎంతో సేవ చేశారన్నారు. కళాశాల ఐక్యూఏసీ కో-ఆర్డినేటరు డాక్టర్ సి.బాపనయ్య గణిత శాస్త్రంలోని వివిధ సిద్ధాంతాలను గురించి వివరించారు.

నేడు జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుడ్లూరు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి మాజీ శాసన సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపుమేరకు గుడ్లూరు లోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఉదయం 10:00 గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం అన్నదాన కార్యక్రమం బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యం లో జరుగుతుంది . అనంతరం గుడ్లూరు లోని ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర రోగులకు పండ్ల పంపిణీ చెయ్యటం జరుగుతుంది . కావున గుడ్లూరు మండలంలోని ఎంపీపీ మండలంలోని సర్పంచ్ లు, ఎంపిటీసీలు, వైఎస్ఆర్సీపీ నాయకులు,వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

పర్లపాడులో రెవిన్యూ సదస్సు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం పర్లపాడు గ్రామంలో శు క్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం తాహసిల్దార్ సిహెచ్. సుబ్బయ్య మాట్లాడుతూ గ్రామంలో రెవెన్యూ సంస్థల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవిన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో విన్నవించి పరిష్కరించుకోవాలని కోరారు, ఈ రెవెన్యూ సదస్సులో చిన్నపాటి సమస్యలను ఇక్కడే పరిష్కరించి ఉచితంగా సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పరిమిత సమయంలో మిగతా సమస్యలను కూడా ఆన్లైన్ చేసి పరిష్కారం చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. మండల టీమంతా ఈ రెవిన్యూ సదస్సులో పాల్గొని రెవెన్యూ సమస్యలను పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు విఆర్ఓ నాగేంద్ర సీఎం సందేశం చదివి రెవెన్యూ సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూరపాటి సురేష్, అధికారులు: ఎండోమెంట్ అధికారి ఉమా, మండల సర్వేయర్ శ్రీనివాసులు, సచివాలయ సర్వేర్లు శివకుమార్, వంశీ, వీఆర్‌వో లు రమేష్, మణి,మల్లి తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం: తహసీల్దార్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం.: రెవిన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తహసీల్దార్ అబ్దుల్ అమీద్ అన్నారు. శుక్రవారం మండలంలోని జెడ్ ఉప్పలపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడంగల్, వన్ బీ,భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో సమస్యలు,భూ విస్తీర్ణంలో తేడాలు తదితర సమస్యలు రెవిన్యూ సదస్సు లో అర్జీలు ఇస్తే అధికారులు పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గోపి రెడ్డి, ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ పావని రెడ్డి, విఆర్ఓ బాదుల్ల, గ్రామ సర్వేయర్ నాగమణి, రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నిరసన

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అత్యున్నత స్థానమైన పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యాలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు కే సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఇందిరా భవన్ లో నెల్లూరు జిల్లా డిసిసి అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి పిలుపుమేరకు బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నాయకులు నిరసన వ్యక్తం తెలిపారు. మీడియా ఇంచార్జ్ కే సంజయ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పైనే అన్ని వ్యవస్థలు నడుపుతూ ఆయన గురించి మాట్లాడటం చాలా దారుణమన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో నడుస్తున్నటువంటి బిజెపి అంబేద్కర్ పైన అమిత్ షా విలువిచ్చిన విధానం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే జాతికి క్షమాపణ చెప్పి అమిత్ షా హోమ్ మినిస్టర్ పదవికి రాజీనామా చేయాలని ఏటూరి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి, అల్లావుద్దీన్, మోహన్, శ్రీరాములు, యువజన కాంగ్రెస్ పప్పర్తి గణేష్, సేవాదళ్ సుజాత, సుధీర్, ఇర్ఫాన్, బద్రి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

సూక్ష్మ నీటి సేద్యం గురించి అవగాహన సదస్సు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం లోని వలేటివారిపాలెం రైతు సేవ కేంద్రం నందుగురువారం రైతులకు మరియు వ్యవసాయ ఉద్యానవన సహాయకులు సూక్ష్మ నీటి సేద్యం గురించి అవగాహన సదస్సు మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ మరియు ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ , ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతు కొరకు డ్రిప్పు మరియు స్ప్రింక్లర్లు రాయితీపైన అందిస్తుందని 5 ఎకరాల లోపు రైతులకు డ్రిప్ 90% రాయితీ ద్వారా ఒక రైతుకు గరిష్టంగా 2,18,000/- రూపాయలు రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు ఐదు ఎకరాల నుండి పది ఎకరాలు లోపు గల రైతులకు 70% రాయితీపైన 3,46,000/- రూపాయలు గరిష్టంగా ఇస్తున్నారు స్ప్రింకులర్లు విషయమై ఐదు ఎకరాల లోపు రైతులకు 55% రాయితీ ద్వారా 30 పైపులు ఐదు స్ప్రింక్లర్లు లేదా 41 పైపులు 9 స్ప్రింక్లర్లు అందిస్తున్నట్లు తెలిపారు. రాయతీ పొందు రైతులు మీ సమీప రైతు సేవా కేంద్రం నందు దరఖాస్తు చేసుకోగలరు కావలసిన డాక్యుమెంట్స్ 1బీ, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, ఫీల్డ్ మ్యాప్ తీసుకొని రైతు సేవ కేంద్రంలోని వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకుల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియచేశారు అలాగే శాఖవరం మరియు వలేటివారిపాలెం గ్రామాలలో మహేంద్ర ఈపీసీ కంపెనీ ద్వారా రైతులకు ప్రభుత్వ రాయితీతో అందించబడిన స్ప్రింక్లర్లు తనిఖీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు నరేష్, మహేంద్ర ఈపీసీ కంపెనీ ప్రతినిధులు శ్రీహరి మరియు అన్ని గ్రామ రైతు సేవ కేంద్రంలోని వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

వైసిపి ఆర్‌టిఐ జిల్లా అధ్యక్షునిగా వీరరఘు

విశాలాంధ్ర-బిట్రగుంట: వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ నెల్లూరు జిల్లా అధ్యక్షునిగా ఆపార్టీ కేంద్ర కమిటీ బోగోలు మండల వైసిపి కన్వీనర్ మద్ది బోయిన వీరరఘును నియమించినటు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కావలి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధనరెడ్డి సిఫారసుమేరకు జగన్మోహన్ రెడ్డి తనను ఈ పదవికి నేరుగా ఎంపిక చేశారని, పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా పనిచేస్తారని, ప్రతి పక్షంలో ఉన్నప్పుడే నాయకుని సమర్థత వెలుగు లోనికి వస్తుందని, తన మీద నమ్మకంతో తనకుఈ పదవి రావడానికి కృషిచేసిన పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నాడు. పార్టీ తన పైవుంచిన నమ్మ కాన్నివమ్ము చేయకుండా పదవికి వన్నెతెచ్చేలా పనిచేస్తానన్నాడు.

వైసీపీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులుగా కంపరాజు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : ఎస్వీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు నియోజకవర్గం నుండి సీనియర్ వైసీపీ నాయకులకు జిల్లా స్థాయి పదవులు ఇచ్చి గౌరవించిన పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డికి, కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌కి ఇరువురు ధన్య వాదాలు తెలియజేశారు. వైయస్సార్ ఇంటెలెక్చువల్ విభాగానికి జిల్లా అధ్యక్షునిగా రావులకొల్లు.బ్రహ్మానందం, వైయస్సార్ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షునిగా కంపరాజు సాంబశివరాజు లను నియమించి నందులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ మాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తామని అవకాశం కల్పించిన బుర్రా మధుసూదన్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు.

మాలకొండ లక్ష్మీనరసింహస్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీలోని మాలకొండ లో కొలువు దీరి ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రం అయిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంనకు సంబంధించిన 14వారాల ద్వారా 1,05,93,411రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమీషనర్, కార్య నిర్వాహణాధికారి కె.వి సాగర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారం 0-345గ్రాములు,వెండి. 2-020 గ్రాములు, విదేశీకరెన్సీ యుఎస్ డాలర్లు.152,కెనడా డాలర్స్ 10,ఇంగ్లం డ్ పౌండ్స్ 60, వచ్చినట్లు ఆయన తెలిపారు.శుక్రవారం జరిగిన హుండీ లెక్కింపు కార్యక్రమమునకు వి. వి.యల్ రవీంద్రనాథ్ ప్రథమశ్రేణి కార్యనిర్వాహణాధికారి కందుకూరు -2గ్రూపు దేవాలయం పర్యవేక్షణలో మాలకొండ ఉపకమీషనర్, కార్యనిర్వాహణాధికారి కె.వి. సాగర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుర్రం మాల్యాద్రికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరుగాంచిన వలేటివారిపాలెం మండల నివాసి గుర్రం మాల్యాద్రి నెల్లూరు జిల్లా టెలికాం బోర్డు అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా నియమితులైన శుభసందర్భంగా కందుకూరు పట్టణంలోని గుర్రం మాల్యాద్రి పొగాకు కంపెనీ నందు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించిన అనంతరం శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. గుర్రం మాల్యాద్రికి టెలికాం బోర్డు అడ్వైజరీ కమిటీలో సభ్యులుగా అవకాశం కల్పించిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. గుర్రం మాల్యాద్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శులు దువ్వూరి రమేష్ చంద్ర, కసుకుర్తి నవరత్నం, ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గద్దం నవీన్, ఆలూరి ఆనంద్ , కందుకూరు నియోజకవర్గం తెలుగుయువత ఉపాధ్యక్షులు జడ రవీంద్రబాబు తదితరులు ఉన్నారు.

స్వచ్ఛభారత్ మూలపురుషుడు గాడ్గే బాబా

విశాలాంధ్ర-కందుకూరు రూరల్:: దేశంలో శుభ్రత పరిశుభ్రత పై మొట్టమొదటిగా ప్రజల్లో చైతన్య నింపిన వ్యక్తి సంత్ గాడ్గేబాబా అని కందుకూరు గాడ్గే బాబా రజక ఉద్యోగుల సంఘం నాయకులుకేవై కోటయ్య అన్నారు. గాడ్గే బాబా వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన తిరుగుతూ పరిశుభ్రత దేశ ఆరోగ్యానికి మూలమని ప్రతి గ్రామములో లిఖీపురు దండుసులి ఏర్పాటు చేసి తన జీవితాంతం పరిశుభ్రత కొరకు పాటుపడిన ఏకైక గొప్ప వ్యక్తి గాడ్గే బాబా అని చెప్పారు. మరొక ఉద్యోగ సంఘ నాయకుడు బొప్పరాజు కాశీరత్నం మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని, అసమానతలు అంటరానితనం పోతాయని నమ్మి దాదాపుగా 150 విద్యాలయాలు శరణాలయాలు వసతి గృహాలు ఏర్పాటు చేసిన గొప్ప విద్యా దాత అని చెప్పారు. మరొక ఉద్యోగ సంఘ నాయకులు కల్లగుంట ఎల్లమంద మాట్లాడుతూ మహారాష్ట్రలో గాడ్గే బాబు పేరు మీద ఎన్నో పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు యూనివర్సిటీలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం ఆయన పేరుమీద పోస్టల్ స్టాంప్ విడుదల చేసిందని స్వచ్ఛభారత్ అవార్డులు గాడ్గేబాబా పేరు మీద ఇస్తున్నారని ఇటువంటి గొప్ప సామాజిక కార్యకర్త జీవిత చరిత్రని పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలని కోరారు. ఈ వర్ధంతి కార్యక్రమములో సంఘ నాయకులు కల్లగుంట మోహన్ రావు కొచ్చర్ల రవి చిట్టేల శ్రీనివాసులు మంచికలపాటి వెంకటేశ్వర్లు మొదలగువారు పాల్గొన్నారు.

అకౌంట్స్ విభాగం అధికారులతో మేయర్ సమావేశం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : నెల్లూరు నగం˘పాలక సంస్థ అకౌంట్స్ విభాగం అధికారులతో మేయర్ స్రవంతి శుక్రవారం సమావేశం నిర్వ హించారు. వివిధ పను లకు సంబంధించి ఎంతెంత బిల్లులు చెల్లించారు. అనే అంశంపై వారితో చర్చించారు. అనంతరం మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు ఎలా ఖర్చు చేశారు ఆరా తీశారు. ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని సూచించారు.

అయ్యప్ప గుడిలో మండల పూజలు

విశాలాంధ్ర-నెల్లూరు: అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి వారికి కేరళ సాంప్రదాయ కార్తీకమాస మండల పూజలు శుక్రవారం వారం ఘనంగా జరిగింది. ఉదయం పాలాభిషేకం, మహాగణపతి హోమం, ఉష పూజ, నవకాభిషేకం, ఉచ్ఛపూజ,శ్రీ వేలి ఉత్సవం, సాయంత్రం మహాదీపారాధన, భగవతి సేవా, అత్తాళ్ళ పూజ, శ్రీ వేలీ ఉత్సవం, పడి కర్పూరం, హరివరాసనం, కార్యక్రమాలు కేరళ తంత్రులచే ఘనంగా జరిగాయి.మండల పూజలకు గాలి బాబు నాయుడు గిరిజమ్మ దంపతులు దంపతులు, మధ్యాహ్నం అన్నదానం ఉభయకర్తలుగా నంబూరు రవీంద్ర కుమార్ జయలక్ష్మి దంపతులు యాకశిరి నాగ శేఖర్ ఇందిరా దంపతులు యాకసిరి పనిరాజ్ దేవసేన దంపతులు రాత్రి అయ్యప్ప స్వాములకు భిక్షా కార్యక్రమానికి ఉపయోగతలుగా ఆకుల కోటేశ్వరరావు తిరుపతమ్మ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, కత్తి మోహన్ రావు, గడ్డం విజయకుమార్, పావలా ప్రసాదు పలువురు అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

నేడు వాతావరణంలో అరుదైన ఘటన

రాత్రి 16గంటలు..పగలు 8గంటలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: సాధారణంగా ఒక రోజు అంటే.. పగలు 12 గంటలు, రాత్రి 12 గంటలు ఉంటుంది. అయితే శీతాకాలంతో పాటు కొన్ని సార్లు పగలు ఎక్కువగా ఉండటం, రాత్రుళ్లు తక్కువగా ఉండటం.. పగలు తక్కువగా ఉండి, రాత్రుళ్లు ఎక్కువగా ఉండటం జరుగుతుంది. సాధారణంగా ఇలా జరిగే ప్రక్రియను అయానంతం సోల్?స్టీస్ అంటారు. తాజాగా అలాంటి రోజు ఈ ఏడాది డిసెంబర్? 21వ తేదీన రాబోతుంది. ఈ రోజున పగటి సమయం(8గంటలు) తక్కువగా, రాత్రి సమయం(16గంటలు) చాలా ఎక్కువగా ఉంటోంది.శీతాకాలపు అయనాంతం ఏర్పడే రోజున సూర్యుని నుండి భూమికి దూరం ఎక్కువగా ఉంటుంది. అలాగే చంద్రకాంతి భూమిపై ఎక్కువ కాలం ఉంటుంది. శీతాకాలపు అయనాంతం ఏర్పడిన రోజున భూమి దాని ధ్రువం వద్ద 23.4 డిగ్రీల వంపులో ఉంటుంది. ఈ సహజ మార్పు కారణంగా 2024, డిసెంబరు 21న ఈ ఏడాదిలో అత్యంత తక్కువ పగలు, సుదీర్ఘమైన రాత్రి ఏర్పడుతుంది. భూమి దాని అక్షం మీద తిరిగే సమయంలో దక్షిణ అర్ధగోళంలో భూమి నుండి సూర్యుడి దూరం గరిష్టంగా ఉన్న రోజున అయనాంతం వస్తుంది. ఇది ఏటా రెండుసార్లు జరిగే ఘట్టం.శీతాకాలపు అయనాంతం ఏర్పడే రోజు, తేదీ ఏటా మారుతూ ఉంటాయి. ఇక ఈ ఏడాది 21వ తేదీన ఈ అరుదైన ఘట్టం సంభవిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే అది డిసెంబర్ 20- 23 తేదీల మధ్యనే వస్తుంటుంది. డిసెంబర్ 21న భూమికి సూర్యునికి గరిష్ట దూరం ఉండటం వల్ల సూర్యకిరణాలు ఆలస్యంగా భూమిని చేరుతాయి. ఈ కారణంగా ఉష్ణోగ్రతలో స్వల్ప తగ్గుదల కూడా కనిపిస్తుంది. దీంతో శీతాకాలంలో ఏర్పడే అయనాంతంపై పలు దేశాలలోని ప్రజలు పలురకాల నమ్మకాలను పాటిస్తుంటారు. చైనాతో పాటు ఇతర తూర్పు ఆసియా దేశాలలో, బౌద్ధమతంలోని యిన్, యాంగ్ శాఖకు చెందిన ప్రజలు శీతాకాలపు అయనాంతం ఐక్యత, శ్రేయస్సును అందించే రోజుగా భావిస్తారు. ఉత్తర భారతదేశంలో శ్రీకృష్ణునికి నైవేద్యం సమర్పించి, గీతాపారాయణం చేస్తారు. రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో పుష్య మాస పండగను ఘనంగా జరుపుకుంటారు. సూర్యుడి ఉత్తరాయణ ప్రక్రియ శీతాకాలపు అయనాంతం నుంచి మొదలవుతుంది. అందుకే మన దేశంలో దీనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది.

అస్తవ్యస్తంగా పారిశుద్ధ నిర్వహణ

ప్రబలుతున్న వ్యాధులు-చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని భీమవరం పంచాయతీ వీధులు దుర్గంధంతో దోమలకు నెలవుగా మారాయి. ఎక్కడ చూసినా చెత్తాచెదారం రోడ్లపై పేడ దిబ్బలు మురికి కాలువలు. కాలు తీసి కాలు పెట్టాలన్న సాధ్యం కాని పరిస్థితి నెలకొంది. వర్షాలు పడుతున్న సమయంలో కనీసం వీధులు శుభ్రం చేసి బ్లీచింగ్ కొట్టించే దిక్కు కూడా లేకపోయింది పర్యవసానంగా భీమవరం పంచాయతీలో విష జ్వరాలు సీజనల్ జబ్బులు రోజురోజుకీ పెరిగిపోతున్న అటు ఆరోగ్య సిబ్బంది గాని ఇటు పంచాయతీ సిబ్బంది కానీ వీధులు శుభ్రం చేసి దోమలు నిల్వ లేకుండా అవగాహన కల్పించి కనీసం ముందస్తు చర్యలు చేపట్టే పరిస్థితి కూడా లేకపోయింది ఎక్కడ చూసినా చెత్తాచెదారం మురికి నీరు తో నిండి భీమవరం పంచాయతీ సీజనల్ వ్యాధులకు కేంద్ర బిందువుగా మారింది వీటిని గాడిలో పెట్టవలసిన అధికారులు మీనమేషాలు లెక్కిస్తూ ఏ పని చేయకుండా వచ్చిన ఇద్దరు ముగ్గురు సిబ్బంది కాలయాపన చేసి వెళ్తున్నారు. గతంలో కూడా సిబ్బంది నిర్లక్ష్యంపై పలు వార్తా కథనాలు ప్రచురించినప్పటికీ వచ్చిన సిబ్బంది ఆఫీసుల్లోనే సినిమాలు వీక్షిస్తున్నటువంటి ఫోటోలతో కూడిన వార్తలు ప్రచురితమైనప్పటికీ వారిని గాడిలో పెట్టే కొత్త బాస్ వచ్చిన ఆయన కూడా వీరితో చేరి పంచాయతీని మరిచిపోయి స్వలాభం కోసం పనులు చేస్తూ పంచాయతీలో పారిశుధ్యం పనులను గాలికి వదిలేసారు. ఒకపక్క జిల్లాలో జికా వైరస్ అలజడి నేపథ్యంలో జిల్లా వైద్య అధికారులు వైద్య సిబ్బందిని అప్రమత్తం చేస్తూ సర్వే నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చిప్పటికీ ఈ పంచాయతీకి వైద్య సిబ్బంది కనపడరు పారిశుద్ధ్య మెరుగుపడదు కావున ఇకనైనా పై అధికారులు స్పందించి ఈ పంచాయతీ యొక్క పారిశుద్ధ్యం ని గాడిలో పెట్టకపోతే మరింత అనారోగ్య సమస్యలు తో ప్రజలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తుందని స్థానికుల గుసగుసలాడుతున్నారు.

డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా

జీ తెలుగు అందిస్తున్న 35 చిన్న కథ కాదు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వినోదంతోపాటు విజ్ఞానం పెంపొందించే కార్యక్రమాలతో అలరించేజీ తెలుగు ఈ సంవత్సరం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని 35 చిన్న కథ కాదు సినిమా ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాసరామానుజన్ గణితశాస్త్రానికి చేసిన సేవలను స్మరించు కుంటూ ఆయనకు నివాళులు అర్పిస్తోంది.జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా 35 చిన్నకథ కాదు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ డిసెంబర్ 22న (ఆదివారం) మధ్యాహ్నం 3 గంటలకు.. జీ తెలుగులో మాత్రమే. 35 చిన్న కథ కాదు సినిమా కథ లెక్కల చుట్టూ తిరుగుతుంది.తిరుపతిలో నివసించే మధ్యతరగతికి చెందిన భార్యాభర్తలు సత్య ప్రసాద్(విశ్వదేవ్రాచకొండ), సరస్వతి (నివేదా థామస్). వారికి ఇద్దరుకొడుకులు అరుణ్(అరుణ్దేవ్ పోతుల), వరుణ్(అభయ్ శంకర్).అరుణ్ గణిత నియమాలు తప్పని వాటిని ఎందుకు పాటించాలంటూ ప్రశ్నలు అడుగుతూ ఉంటాడు.మ్యాథ్స్ టీచర్ చాణక్య వర్మ(ప్రియదర్శి) అరుణ్ని జీరో అని పిలవడంతో సరస్వతి,సత్య ఆందోళన చెందుతారు. అరుణ్ అడిగే ప్రశ్నలేంటి? సరస్వతి తన కొడుకు సమస్యను ఎలా పరిష్కరిస్తుంది? అనేవిషయాలు తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే 35 చిన్న కథ కాదు సినిమా చూడాల్సిందే.గణిత శాస్త్రంలో అంకెలు సృష్టించే మాయాజాలం, ఆకట్టుకునే కథాంశంతో మేళవించిన అసాధారణ కథతో రూపొందిన ఈసినిమాకి నందకిషోర్ ఈమని దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో నివేదా థామస్,ప్రియదర్శి, విశ్వదేవ్ రాచకొండ, గౌతమి కీలక పాత్రలు పోషించారు. ఎమోషనల్ అండ్ ఫ్యామిలీఎంటర్టైనర్గా అలరించిన 35 చిన్న కథ కాదు సినిమాని జీ తెలుగు వేదికగా మీరూచూసేయండి.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కావలి : ముసునూరు గురురాఘవేంద్ర కాలనీలో శరవేగంగా జరుగుతున్న రైల్వే అండర్ పాస్,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సైడ్ డ్రైనేజ్ మరియు రోడ్డు విస్తరణ పనులనుఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పరిశీలించారు. ఇందిరమ్మ కాలనీ, బాలకృష్ణారెడ్డి నగర్, వెంగళరావు నగర్ మరియు చంద్రబాబునగర్ ప్రజల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచే బృహత్తర కార్యం రైల్వే అండర్ పాస్ మర్రి చెట్టు గిరిజన కాలనీవాసుల వరద నీటి కష్టాలనుండి విముక్తి కోసం ఈ నిర్మాణాలను చేపట్టినట్లు ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు.

మద్యం షాపును తొలగించాలి

సిఐటియు, ప్రజా సంఘాల వినతి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని పోకూరు అంబేద్కర్ నగర్ ప్రక్కనే ఇటీవల ఏర్పాటు చేసిన మద్యం షాపును తక్షణమే తొలగించాలని సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ ల ఆధ్వర్యంలో ఈరోజు కందుకూరు ఎక్సైజ్ ఆఫీసులో ఎక్సైజ్ వెంకట్రావుకి వినతిపత్రం ఇచ్చారు. అంబేద్కర్ నగర్ కాలనీవాసులంతా కూలినాలి చేసుకుని తన కుటుంబాలను పోషించుకోవలసి వస్తుందని, కాలనీ ప్రక్కనే మద్యం షాప్ ను ఏర్పాటు చేస్తే వచ్చిన కూలి డబ్బులు ఎంత మద్యం షాప్ కే దళితులంతా సమర్పించాల్సి వస్తుందని ప్రజాసంఘాల నాయకులు జీవీబీ కుమార్, జీ.వి, ఆ గ్రామ ఎంపీటీసీ గౌరవ సలహాదారులు నూక తోటి వీరనారాయణ లు సిఐ కి వివరించారు. ఇప్పుడు ఏర్పాటు చేసిన షాపు మహిళలు బహిర్భూమికి వెళ్లే ప్రదేశంలో ఏర్పాటు చేశారని, మద్యం బాబులు ఆగడాలు మహిళలపై పెరుగుతాయనిపేర్కొన్నారు. ఆ ప్రక్కనే చర్చి కూడా ఉందని తెలిపారు. ఈపాటికే ఇటీవల కాలంలో ఏర్పాటు చేసిన మద్యం షాపును తక్షణమే తొలగించాలని స్థానిక శాసనసభ్యులకు కూడా విన్నవించుకున్నామని తెలిపారు. కాలనీ ప్రక్కనే కాకుండా మరో ప్రాంతంలో ఏర్పాటు చేస్తే తమకు అభ్యంతరం లేదని తెలిపారు. దీనిపై స్పందించిన సీఐ 20 రోజులలోఅక్కడ నుండి మరో ప్రాంతానికి తరలిస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కాలనీవాసులు తోపాటు కెవిపిఎస్ నాయకులు పత్రే భాస్కరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దువ్వూరి జాన్, చేవూరు లోకేష్ తదితరులు ఉన్నారు

అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర- కావలి రూరల్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసిన ఘటన శుక్రవారం కావలి మండలం సర్వాయ పాలెంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఎక్సైజ్ సి ఐ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కావలి మండలం సర్వాయపాలెం గ్రామంలో ఇస్సారపు శీనయ్య అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై దేవిక సిబ్బందితో వెళ్లి అక్రమంగా మద్యం అమ్ముతున్న శీనయ్యను అదుపులో తీసుకొని 12 మద్యం క్వార్టర్ బాటిల్ ను స్వాధీనం చేసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.